## క్లుప్తంగా

### బంద్ విజయవంతం చేయండి

కొమరాడ/గుమ్మలక్ష్మీపురం: 1/70 భూ బద లాయింపు నిషేధ చట్టంపై స్పీకరు అయ్యన్న పాత్రుడు చేసిన అవగాహన రాహిత్య వ్యాఖ్య లను నిరసిస్తూ ఈ నెల 12వ తేదీన చేపడు తున్న పార్వతీపురం మన్యం జిల్లా బంద్‌ను విజయవంతం చేయాలని ఆదివాసీ జేఏసీ నాయకులు, సీపీఎం నేత కొల్లి సాంబమూర్తి ఓ ప్రకటనలో శనివారం కోరారు. గిరిజన సం ఘాల నేతలు, గిరిజనులు పెద్దఎత్తున బంద్‌లో పాల్గొని, జయప్రదం చేయాలన్నారు. అనం తరం బంద్ కరపత్రాలను ఆవిష్కరించారు.

### ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

పాలకొండ రూరల్: వాహన చోదకులు ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించాలని పాల కొండ సీఐ మీసాల చంద్రమౌళి అన్నారు. శని వారం స్థానిక కోటదుర్గమ్మ దేవస్థానం కూడలి, రాజాం, వీరఘట్టం రహదారుల్లో వాహన తని ఖీలు చేపట్టారు. డ్రైవింగ్ లైసెన్స్‌లు లేకుండా వాహనాలు నడుపుతున్న మైనర్లకు అవగాహన కల్పించారు. మద్యం మత్తులో డ్రైవింగ్ చేస్తున్న వారికి.. ఓవర్ లోడ్‌తో రాకపోకలు సాగిస్తున్న వారికి అపరాధ రుసుం విధించారు.

### నేటి నుంచి మహాలక్ష్మి పేరంటాల తీర్థం



భక్తులచే పూజలందుకుంటున్న మహాలక్ష్మి పేరంటాలు

వీరఘట్టం: మండలంలోని తెట్టంగిలో వెలిసిన మహాలక్ష్మి పేరంటాల తీర్థం (ఆలయ 48వ వార్షికోత్సవం) ఈనెల 9 తేదీ నుంచి 11 వరకు నిర్వహించనున్నారు. ఆలయ ధర్మకర్త నారా యణరావు, జయలక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో వేడుకలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు చేశా రు. మొదటి రోజు నిత్య పూజా కార్యక్రమాల తో పాటు విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవచనం, కలశ స్థాపన, నవగ్రహ మండప ఆరాధన, తది తర పూజలు నిర్వహిస్తారు. సోమవారం ముత్తై దువులకు అమ్మవారి పసుపు, కుంకుమ, గాజు లు, ప్రసాదం అందజేస్తారు. మంగళవారం శ్రీలక్ష్మీనారాయణ కళ్యాణం నిర్వహిస్తారు. మూడు రోజులూ రాత్రిపూట సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నిర్వా హకులు తెలిపారు.

### ఘనంగా కందికొత్తలు పండగ



ఛతరమ్మ దేవతను ఊరేగిస్తున్న దృశ్యం

గుమ్మలక్ష్మీపురం: మండలంలోని చాపరాయి బిన్నిడి గ్రామంలో కందికొత్తలు(ఛతరగడ) పండగ ఘనంగా నిర్వహిస్తున్నారు. ప్రతిరోజూ ఉదయం గ్రామదేవతకు ప్రత్యేక పూజలు చేసి, ఛతరమ్మ, గొడ్డలమ్మ దేవతలను ఊరేగిస్తున్నా రు. ఉత్సవాల్లో భాగంగా చేస్తున్న గిరిజన సం ప్రదాయ నృత్యాలు, డప్పు వాయిద్యాల ప్రద ర్శనలు చూపరులను విశేషంగా ఆకట్టుకుంటు న్నాయి.

### ఆకట్టుకున్న హరేరామ సంకీర్తన



కీర్తనలు ఆలపిస్తూ నృత్యాలు చేస్తున్న గ్రామస్తులు

భామిని: మండలంలోని పసుకుడిలో కృష్ణచైత న్యస్వామికి మాఘ ఏకాదశి సందర్భంగా శని వారం హరేరామ సంకీర్తన చేపట్టారు. గ్రామం లోని గోమాత సహిత శ్రీకృష్ణ చైతన్య స్వామి మందిరంలో గ్రామస్తులు ప్రత్యేక పూజలు చేశారు. లోకశాంతి కోసం ప్రతి ఏడాదీ 24 గం టల పాటు హరేరామ సంకీర్తనలు చేపడతామ ని సర్పంచ్ బెవరాభార్గవనాయుడు తెలిపారు.

### పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

సీతానగరం: మండలంలో రెండో విడతగా మంజూరైన గోశాలలు నిర్దేశించిన ప్రదేశంలో నాణ్యతా ప్రమాణాలకు లోబడి గడువులోగా పూర్తి చేయాలని ఏపీఓ భాను సూచించారు. మండలంలోని ఆర్.వెంకంపేట, పణుకుపేట, కాశీపేట గ్రామాల పాడి రైతులకు మంజూరు చేసిన గోశాలల నిర్మాణ పనులను టెక్నికల్ సహాయకులతో కలిసి శనివారం పరిశీలిం చారు. ఉపాధి పథకం నిధుల గోశాలల నిర్మా ణానికి మంజూరు చేస్తున్నట్టు తెలిపారు. ఆమె వెంట టెక్నికల్ సహాయకులు ఉన్నారు.

# నులి పురుగులను నులిమేద్దాం..






డీ వార్మింగ్ డే సందర్భంగా రూపొందించిన అవగాహన కరపత్రం

- 10న డీ వార్మింగ్ డే
- పంపిణీకి ఆల్బెండజోల్ మాత్రలు సిద్ధం
- డిప్యూటీ డీఎంహెచ్‌ఓ కేవీ పార్వతి

భామిని:

పిల్లలలో పలు రుగ్మతలకు కారణమైన నులి పురుగుల నిర్మూలనకు రంగం సిద్ధమైంది. జాతీయ నులి పురుగుల నిర్మూలన దినం సందర్భంగా పిల్లలలో అధిక వ్యాధులకు కారణమైన కడుపులోని నులి పురుగులను ఆల్బెండ్‌జోల్ మాత్రలతోనే నిర్మూలించడానికి అధికారులు ఏర్పాట్లు చేశారు. నులి పురుగుల వల్ల శారీరక పెరుగుదల తగ్గము ఖం పడుతుందని వైద్యులు చెబు తున్నారు. ఆకలి మందగించడం , బలహీనత, ఆందోళన, కడుపు నొప్పి, వికారం, వాంతులు – విరేచ నలు, మలంలో రక్తం పడడం వంటి లక్షణాలు కనిపిస్తే నులి పురుగులు ఆశించినట్లు అనుమానించాల్సిందే. భోజనానికి ముందు చేతులు శుభ్రంగా కడుక్కుంటే కొంతవరకు నులి పురుగులను నివారించవచ్చని వైద్యులు సలహా ఇస్తున్నారున. ఈ నెల 10న డీ వార్మింగ్ డే సంద ర్భంగా 19 ఏళ్ల లోపు చిన్నారులందరికీ మాత్రలు పంపిణీ చేయనున్నారు.

**19 ఏళ్ల లోపు వారందరికీ..**

పార్వతీపురం మన్యం జిల్లాలో 19 ఏళ్ల లోపు చిన్నారులు 1,90,438 మంది ఉన్నట్లు గుర్తించారు. 2054 అంగన్‌వాడీ కేంద్రాల్లో గల 19,106 మంది చిన్నారులచే మాత్రలు మింగిస్తారు. ఇందులో 1 నుంచి 2 ఏళ్ల లోపు పిల్లలకు సగం మాత్ర వేయాలి. ఆపై వయసున్న వారిచే ఒక మాత్ర మింగించాలి.

**ఏర్పాట్లు పూర్తి..**



ప్రధానంగా విద్యార్థులలో రక్త హీనత నిర్మూలనకు కార్యాచ రణ చేపట్టాం. అలాగే వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పి స్తున్నాం. చిన్నారులందరికీ మాత్రలు పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు పూర్తి చేశాం. జిల్లాను వివిధ రూట్లుగా విభజించి సరిపడా సిబ్బందిని నియమించాం.

– కె.విజయపార్వతి, డిప్యూటీ డీఎంహెచ్‌ఓ, సీతంపేట

## వినతులు పరిష్కరించాలి



సిబ్బందికి సూచనలు చేస్తున్న తహసీల్దార్ బాలమురళీకృష్ణ

పాలకొండ: రెవెన్యూ సదస్సుల్లో అందించిన విన తులను సత్వరమే పరిష్కరించాలని తహసీల్దార్ బాలమురళీకృష్ణ తెలిపారు. శనివారం స్థానిక రెవె న్యూ కార్యాలయంలో వీఆర్‌ఓలు, సర్వేయర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామాల వారీగా సమీక్ష నిర్వహించారు. మండలంలో 37 రెవెన్యూ సదస్సులు నిర్వహించ గా.. 2865 వినతులు అందాయని అధికారులు తెలి పారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ .. ముందుగా రీ సర్వేకు సంబంధించిన వినతులను పరిష్కరించాలని సూచించారు. ఫీల్డ్ లెవిల్‌లో పరి ష్కరించాల్సిన సమస్యలను రైతుల సమక్షంలో విచారించి, పరిష్కరించాలన్నారు. ఆయనతో పాటు రీ సర్వే డీటీ సన్యాసిరావు ఉన్నారు.

### ఫ్యాన్ల వితరణ..



మండలంలోని తలవరం జిల్లా పరిషత్ హైస్కూ ల్ పూర్వ విద్యార్థి సొల్లంగి గోవిందరావు తన తండ్రి చిట్టిబాబు జ్ఞాపకార్థం తాను చదువుకున్న పాఠశాలకు శనివారం ఫ్యాన్లు వితరణగా అందజే శారు. మూడు సీలింగ్ ఫ్యాన్లు, ఒక టేబుల్ ఫ్యాన్‌తో పాటు ఒక గోడ గడియారాన్ని హెచ్ఎం వై.జగన్‌కు అందించారు. కార్యక్రమంలో ఉపా ధ్యాయులు కె.జనార్దనరావు, జి.రామారావు, తది తరులు పాల్గొన్నారు. -వీరఘట్టం

### ఆహ్లాదాన్ని పంచుతూ..



ప్రస్తుత వ్యవసాయ సీజన్‌లో ఎక్కడ చూసినా కట్టెజనుము పంట కనిపిస్తోంది. బంగారు వర్ణంతో కూడిన ఆకర్షణీయమైన పూలతో ఆహ్లాదాన్ని పంచుతూ చూపర్లను ఆకట్టుకుంటోంది. పాలకొండ – వీరఘట్టం, విశాఖ, శ్రీకాకుళం రహదారుల్లో పచ్చిరొట్ట సేద్యంలో భాగంగా కట్టెజనుము సాగు చేస్తు న్నారు. ఎకరాకు 12 కిలోల విత్తనాలు వేస్తే ఐదు నుంచి ఏడు క్వింటాళ్ల దిగుబడి వస్తుంది. ఈ పంటను బాగా కలియదున్నడం వల్ల భూసారం పెరుగుతుంది. – పాలకొండ రూరల్

### కమ్మేసిన పొగమంచు



కొమరాడ మండలాన్ని పొగమంచు కమ్మేసింది. రాత్రి 8 గంటల నుంచే మంచు కురువడం ఆరంభమై ఉదయం 8 గంటల వరకు ఉంటోంది. దట్టంగా కురుస్తున్న మంచు కారణంగా ఎక్కడ ఏం ఉందో కాన రావడం లేదు. ఎదురుగా వస్తున్న మనిషి కూడా దగ్గరకు వెళ్తే తప్ప కనిపించని దుస్థితి. టార్చిలైట్లు, సెల్‌ఫోన్ లైట్లు వేసుకుని మరీ బయటకు వెళ్లాల్సిన పరిస్థితి. ఈ చిత్రంలో కనిపిస్తోంది.. కొమరాడ మం డలం, కందివలస వద్ద శనివారం కురిసిన మంచు దృశ్యం. -కొమరాడ

## కందిపప్పు ఇవ్వడం లేదు..



సీతంపేట: ఈ నెల నిత్యావసర సరుకుల సరఫ రాలో కందిపప్పు ఇవ్వలేదు. దీంతో లబ్ధిదారులు బయట మార్కెట్‌లో కొనుగోలు చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. గత నెలలో కొన్ని గ్రామాల్లో లబ్ధిదారులకు కందిపప్పు ఇవ్వగా.. మరికొన్ని గ్రామాల లబ్ధిదారులకు సరఫరా చేయలేదు. ఈ నెల పూర్తిగా సరఫరా నిలిపివేయడంతో లబ్ధిదా రులు ఆందోళన చెందుతున్నారు. బహిరంగ మార్కెట్‌లో కిలో కందిపప్పు రూ. 180 వరకు పలు కుతోంది. రేషన్ డిపో ద్వారా అయితే కిలో రూ. 67కే ఇచ్చేవారు. సాధారణ, మధ్య తరగతి ప్రజలు బహిరంగ మార్కెట్‌లో కందిపప్పు కొనలేకపోతు న్నారు. సీతంపేట ఏజెన్సీలో 16,500 వరకు తెలుపు రేషన్‌కార్డులు ఉన్నాయి. వీరికి 35 టన్నుల కందిపప్పు ప్రతి నెలా అవసరం అవుతుంది. ఈ నెల సివిల్ సప్లై ద్వారా కేవలం బియ్యం, పంచదార మాత్రమే ఇస్తున్నారు. బయట మార్కెట్‌లో నిత్యావసర సరుకులు, కూరగాయల ధరలు బెం బేలెత్తిస్తున్నాయి. ఈ తరుణంలో కనీసం కంది పప్పు కూడా సరఫరా చేయకపోతే ఎలా అన్ని లబ్ధి దారులు ప్రశ్నిస్తున్నారు. ఈ విషయమై సివిల్ సప్లైస్ డీటీ మధుసూదనరావు వద్ద ప్రస్తావించగా కొన్ని రేషన్ డిపోలకు మాత్రమే కందిపప్పు వచ్చిం దన్నారు.

## ప్రశాంతంగా ప్రజ్ఞా వికాస పరీక్ష



పరీక్షకు హాజరైన విద్యార్థులు

గుమ్మలక్ష్మీపురం: కురుపాం మండల కేంద్రంలోకి కిశోర్ చంద్రదేవ్ డిగ్రీ కళాశాలలో ఎస్ఎఫ్ఐ, యూటీఎఫ్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం జరి గిన ప్రజ్ఞా వికాస పరీక్ష ప్రశాంతంగా జరిగింది. పదో తరగతి పబ్లిక్ పరీక్షల నేపథ్యంలో విద్యార్థుల్లో నెలకొనే పరీక్షల భయం తొలగించేందుకు ఇటువం టి పరీక్ష దోహదపడుతుందని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కె.రాజు తెలిపారు. మొత్తం 500 మంది విద్యార్థులు ఈ పరీక్షను రాశారన్నారు. ఈ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి తొలి మూడు స్థానాల్లో నిలిచిన వారికి నగదు బహుమతి అందజేయడం జరుగుతుందన్నారు. మండల స్థాయిలో జరిగిన పరీక్షలో సత్తా చాటిన వారికి కూడా ప్రశంసాపత్రా లు అందిస్తామన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు బి.విష్ణు, కె.నితిన్, అధ్యాపకుడు జి. వంశీ తదితరులు పాల్గొన్నారు.

## తెగుళ్లు అధిగమించాలి..

పాలకొండ రూరల్: మారుతున్న ఉష్ణోగ్రతల నేప థ్యంలో పుచ్చ పంటకు తెగుళ్లు ఆశించే అవకాశం ఉందని ఉద్యానవన శాఖాధికారి తమ్మినేని అమ రేశ్వరి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పంట ప్రారంభ దశలో తామర పురుగు, రసం పీల్చు, తేనుబంక, ఎర్రనల్లి తెగుళ్ల కారణంగా నష్టం వస్తుం దని పేర్కొన్నారు. వీటిని అధిగమించేందుకు నీలి రంగు, పసుపు రంగు జిగురు అట్టలు ఎకరాకు పది వరకు ఏర్పాటు చేయాలని సూచించారు. 1500 పీపీఎం కలిగిన వేపనూనె లీటర్ నీటిలో కలిపి 10 రోజుల వ్యవధిలో ఒకసారి పిచికారీ చేయాల న్నారు. తామరపురుగు నివారణకు ఫిప్రోనిల్ 2 మిల్లీ లీటర్లు లేదా ఇమిడాక్లోప్రైడ్ 0.3 ఎం.ఎల్ లీటర్ నీటిలో కలిపి పిచికారీ చేయాలని సూచిం చారు. తేనెబంక నివారణకు డైమిథేయేట్ 400 ఎం .ఎల్‌ను 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేయా లన్నారు. అలాగే ఎర్రనల్లి నివారణకు స్పైరోమెసిన్ 1.25 మిల్లీలీటర్లు లేదా ప్రొపర్‌గైట్ 2 ఎం.ఎల్ లీటర్ నీటిలో కలిపి పిచికారీ చేయాలని సూచిం చారు. బూడిద తెగులు నివారణకు హెక్సాకొనజోల్ లీటర్ నీటిలో 2 ఎం.ఎల్ వంతున కలిపి పిచికారీ చేయాలని పేర్కొన్నారు.

### ప్రచారం

పాలకొండ: ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో ఉన్న పీడీఎఫ్ అభ్యర్థి కోరెడ్ల విజయగౌరికి మద్ద తుగా సీపీఎం నాయకులు శనివారం నగరంలో ప్రచారం నిర్వహించారు. ఎన్నికలో మొదటి ప్రాధాన్యత ఓటు విజయగౌరికి వేయాలని సీపీఎం నాయకులు, పలువురు ఉపాధ్యాయులు కోరుతూ కరపత్రాలు పంపిణీ చేశారు.

## భక్తిశ్రద్ధలతో భీష్మ ఏకాదశి పూజలు



వీరఘట్టం: పూజలందుకున్న సత్యనారాయణస్వామి

పాలకొండ: భీష్మ ఏకాదశి పూజలు శనివారం పట్ట ణంలో ఘనంగా నిర్వహించారు. అన్నవరం గ్రామ సమీపంలో ఉన్న వేంకటేశ్వరస్వామి, పట్టణంలోని జగన్నాథస్వామి ఆలయాలకు భక్తులు పోటెత్తారు. మహిళలు సామూహిక కుంకుమ పూజలు నిర్వహిం చారు.

**భక్తిశ్రద్ధలతో..**

వీరఘట్టం: భీష్మ ఏకాదశి సందర్భంగా మండలం లోని వైష్ణవ క్షేత్రాలకు భక్తులు పోటెత్తారు. స్థానిక రమాసహిత సత్యనారాయణస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు సర్వాజోస్యుల చంద్రమౌళీ శర్మ, సతీష్‌శర్మ, రమేష్ శర్మలు భక్తుల గోత్రనామాలతో పూజలు నిర్వహించారు. అలాగే కడకెల్ల, తలవరం, బిటివాడ గ్రామాల్లోని ఆలయా లు కూడా భక్తులతో కిటకిటలాడాయి.

## లారీ పరిశ్రమను ఆదుకోరూ...

సాలూరు: విజయవాడ తరువాత రాష్ట్రంలో అత్య ధిక లారీలు ఉన్న సాలూరు లారీ పరిశ్రమ నేడు చాలా దయనీయ పరిస్థితుల్లో ఉందని, మంత్రి సం ధ్యారాణి ప్రభుత్వంతో చర్చించి ఆదుకోవాలని రిపబ్లికన్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గొంప ప్రకాశరరావు కోరారు. శనివారం పట్టణంలో ఆయన మాట్లాడుతూ, ఆయిల్ ధరలు పెరగడం, టోల్ గేట్లు, ట్యాక్సులు పెరగడంతో లారీ యజమానులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అప్పుల ఊబిలో యజమానులు, ఆకలి కేకలతో కార్మికులు అలమటిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. లారీ ఓ ట్రిప్పు వెళ్లి వచ్చాక యజమానికి డబ్బులు మిగలకపోగా, సొంత డబ్బులు పెట్టుకో వాల్సి వస్తుందని వాపోయారు. దీనిపై ప్రభుత్వం లారీ యజమానులతో చర్చించి పరిశ్రమను ఆదు కోవాలని కోరారు. మంత్రి సంధ్యారాణి ఈ విషయంలో చొరవ తీసుకోవాలని, అలాగే మం డలంలో జీగిరాం జ్యూట్ ఫ్యాక్టరీని తెరిపించి కారి ్మకులకు ఉపాధి కల్పించాలని కోరారు.

# ఆర్టీసీ ఆదాయానికి ప్రైవేటు

- రోజుకు రూ.30 నుంచి 40వేలకు పైగా నష్టం
- కార్లు, ఆటోల్లోనే ఎక్కువ మంది ప్రయాణం
- పార్వతీపురం డిపో పరిధిలో 100 బస్సులు



పార్వతీపురం ఆర్టీసీ డిపో ఇన్ గేట్ వద్ద ప్రయాణికుల కోసం వేచి ఉన్న ఆటోలు

పార్వతీపురం టౌన్:

జిల్లా కేంద్రమైన పార్వతీపురం నుంచి అనేక రూట్లలో ఆర్టీసీ బస్సులు నిత్యం వేలాది మందిని తమ గమ్యస్థానాలకు చేర్చుతున్నాయి. సాలూరు, పాలకొండ, కురుపాం, విజయనగరం, విశాఖప ట్టణం, రాజమండ్రి, విజయవాడతో పాటూ జిల్లాలో వివిధ మార్గాల్లో బస్సు సర్వీసులు నడుపు తున్నారు. అయినప్పటికీ ప్రయాణికుల రవాణా అవసరాలకు అనుగుణంగా ఆర్టీసీ బస్సులు తిప్పక పోవడంతో వందల మంది ప్రైవేటు వాహనాలను ఆశ్రయిస్తున్నారు. ప్రైవేటు బస్సులు, ఆటోలు, కార్లలో ప్రయాణికులు వెళ్తుండడంతో ఆర్టీసీ ఆశిం చిన ఆదాయాన్ని ఆర్జించలేకపోతోంది.

**● నిత్యం 22 వేల మంది రాకపోకలు**

ఆర్టీసీ డిపో నుంచి ప్రతి నిత్యం సుమారు 22 వేల మంది తమ గమ్య స్థానాలకు చేరుతున్నారు. జిల్లా కేంద్రం, ఒడిశా సరిహద్దు కావడంతో పరిసర ప్రాం తాల్లోని వివిధ మండలాల్లో ప్రభుత్వ కార్యాల యాల్లో పనిచేసే ఉద్యోగులు, ఉపాధ్యాయులు, వ్యాపారులు సైతం ఆర్టీసీ బస్సుల్లోనే ప్రయాణిస్తుం టారు. కలెక్టరేట్, ఎస్పీ కార్యాలయం, కోర్టు, జిల్లా ఆస్పత్రి, ఆయా కార్యాలయాల్లో పనులు చూసు కోవడానికి పరిసర గ్రామాలు, మండల కేంద్రాల నుంచి పార్వతీపురం పట్టణానికి వచ్చే వారి సంఖ్య అధికంగానే ఉంటుంది. వీరిలో అధిక శాతం మంది ఆర్టీసీ బస్సుల్లోనే రాకపోకలు సాగిస్తుంటారు.

**● డిపోలో 100 బస్సులు**

ఆర్టీసీ డిపోలో హైర్, ప్రభుత్వ బస్సులు కలిపి 100 ఉన్నాయి. వీటి ద్వారా డిపోకు నిత్యం రూ.17.50 లక్షల ఆదాయం వస్తుంది. ముఖ్యంగా విశాఖపట్ట ణం, విజయనగరం, సాలూరు, పాలకొండ వెళ్లే బస్సులకు అధిక ఆదాయం వస్తుంది. కూనేరు, కురుపాం వంటి ప్రాంతాలకు ప్రయాణికుల రద్దీ పెద్దగా ఉండని కారణంగా ఎక్కువ బస్సులు తిప్పడం లేదు. ఈ మార్గాల్లో ప్రయాణికులను ప్రైవేట్ వాహనాల్లో తరలించడాన్ని కట్టడి చేస్తే డిపోకు మరికొంత ఆదాయం వచ్చే అవకాశం ఉంది.

### నిబంధనలకు తూట్లు

ఆర్టీసీ బస్టాండుకు కనీసం 500 మీటర్లలోపు ప్రైవేట్ వాహనం నిలపకూడదని, ప్రయాణికు లను తరలించకూడదని నిబంధనలు ఉన్నా అధి కారుల నిర్లక్ష్యంతో నిబంధనలు పట్టించుకో వడం లేదు. దీంతో ప్రైవేట్ వాహనాల జోరు కొనసాగుతోంది. ఆర్టీసీ డిపో నుంచి నిత్యం విశాఖపట్టణానికి బస్సులు తిప్పుతున్నారు. విశా ఖపట్టణానికి ఉన్న డిమాండ్‌ను ప్రైవేట్ వాహ నాలు కూడా సొమ్ము చేసుకుంటున్నాయి. సుమారు 8 వరకు ప్రైవేటు బస్సులు ఆర్టీసీ కాం ప్లెక్స్ సమీపంలో ప్రయాణికులను తరలిస్తు న్నారు. కురుపాం, కూనేరు, కొమరాడ, ఒడిశా రాష్ట్రం అలమండ, నారాయణపట్టణం చుట్టు పక్కల గిరిజన గ్రామాలకు వెళ్లె రూట్లలో ఆర్టీసీ బస్సులు పెద్దగా తిప్పకపోవడంతో ఆయా రూట్లలో ఆటోల వారిదే రాజ్యంగా మారింది. ఇలా ప్రైవేట్ వాహనాల దందా కారణంగా ఆర్టీసీ డిపో పరిధిలో రోజుకు సుమారు రూ.30 నుంచి 40వేలకు పైగానే నష్టం వాటిల్లుతుందని అంచనా.

### కేసులు నమోదు చేస్తున్నాం..



బస్టాండు వద్ద ప్రైవేట్ వాహనాలు, ఆటోలు నిల పకుండా, ప్రయాణికు లను తరలించకుండా ఆర్టీసీ సెక్యూరిటీ విభాగం ద్వారా కట్టడి చేస్తున్నాం. పాత బస్టాండు వద్ద ఆటోలకు కూడా అడ్డుకట్ట వేస్తున్నాం. ఆయా వాహనాలను నిరోధించడానికి పోలీ సుల సాయం తీసుకుంటున్నాం. ఆర్టీసీ బస్టాండ్‌ల నుంచి ప్రయాణికులను తరలిం చే ప్రైవేట్ వాహనదారులపై కేసులు నమోదు చేసి చట్టపరంగా చర్యలు తీసుకుం టాం.

– కనకదుర్గ, డిపో మేనేజర్, పార్వతీపురం

## రహదారి ప్రమాదాలపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న పోలీసులు

సీతంపేట: రహదారి ప్రమాదాలపై వాహనచోదకు లకు ఎస్సై వై. అమ్మన్నరావు శనివారం అవగాహన కల్పించారు. స్థానిక అడ్వంచర్ పార్క్ వద్ద నిర్వ హించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడు తూ.. ఆటోలు, ఇతర వాహనాల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోరాదన్నారు. ఘాట్ రోడ్డులో డ్రైవింగ్ చేసేటప్పుడు అప్రమత్తంగా ఉం డాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు తప్ప నిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. కార్యక్రమంలో ఏఎస్సై సంజీవ్, తదితరులు పాల్గొన్నారు.

## ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలి



ప్రచారం చేస్తున్న వైద్య సిబ్బంది

భామిని: నులి పురుగుల నివారణకు ప్రతి ఒక్కరూ ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలని బత్తిలి, బాలేరు పీహెచ్‌సీ సిబ్బంది తెలిపారు. ఈ నెల పదో తేదీన డీ వార్మింగ్ డే సందర్భంగా శనివారం ఆయా పీహెచ్‌సీల పరిధిలో అవగాహన ర్యాలీఉ నిర్వహిం చి, ప్రజలను చైతన్య పరిచారు. వైద్యాధికారులు డి. శివకుమార్, కొత్తపల్లి రవీంద్ర, దామోదరరావు ఆ ధ్వర్యంలో పోస్టర్లు ఆవిష్కరించారు. బత్తిలి మేజర్ పంచాయతీలో ఇం టింట ప్రచారం నిర్వ హించారు.

### పింఛన్‌దారుల సమావేశం రేపు

పార్వతీపురం టౌన్: పింఛన్‌దారుల నెలవారీ సమావేశం సోమవారం రైతుబ జారు వద్ద రాష్ట్ర పింఛ న్‌దారుల భవనంలో నిర్వహించనున్నట్లు ప్రభుత్వ పింఛన్‌దా రుల అసోసియేషన్ జిల్లా కార్యదర్శి గణప తిరావు శనివారం తెలి పారు. లైఫ్ సర్టిఫికెట్ రిజిస్ట్రేషన్ కాని వారు ఆధార్ కార్డు, ఫోన్ తీసుకురావాలన్నారు.